:: "శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం" ::

:: శ్రీ త్యాగరాజ స్వామివారి కృతి – 18.08.2021 ::

:: గానం : శ్రీమతి డా॥ ఆముక్త మాల్యద సుషమ ::

**01.** పల్లవి : నాపాలి శ్రీరామ భూపాలక సోమ ।
కాపాడ సమయము నీ పాదము లీరా ॥ ॥ నాపాలి ॥

**02.** చరణం : భళి భళి భక్తుల పూజా ఫలము నీవనుకొంటి ।
నళినలోచన నీకు నలుగు పెట్టెరా ॥ ॥ నాపాలి ॥

**03.** చరణం : కోటి మన్మధులైన సాటిగా నీ సొగసు ।
నాటియున్నది మదిని మేటి శ్రీరామ ॥ ॥ నాపాలి ॥

**04.** చరణం : తొలి పూజా ఫలమేమో కలిగె నీపద సేవ ।
నలువకైనను నిన్ను తెలియగ తరమా ॥ ॥ నాపాలి ॥

**05.** చరణం : పతిత పావన నీవు పాలించకుంటేను ।
గతి మాకెవరు మమ్ము గ్రక్కున బ్రోవు ॥ ॥ నాపాలి ॥

**06.** చరణం : కోరి నీ పద సేవ సారెకు సేయను తలచి ।
మారామా నాలోనే మరులు కొన్నాను ॥ ॥ నాపాలి ॥

**07.** చరణం : నిరుపేదకబ్బిన నిధి రీతి దొరికితివి ।
వర త్యాగరాజునికి వరద మ్రొక్కెదరా ॥ ॥ నాపాలి ॥

\- \- \-